

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ జీవగడ్డ పేపర్, చానల్‌లో పనిచేయుటకు జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు, మండల రిపోర్టర్స్ కావలెను. ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి 79936 13224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , బుధవారం 18-03-2026 సంపుటి :02 సంచిక : 168 పేజీలు :04 వెల : 3.00


# తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం



హైదరాబాద్, మార్చి 17: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

2 లో





2 లో

## అన్నీ అబద్ధపు ప్రచారాలే

### కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్

హైదరాబాద్, మార్చి 17: మహిళలంటే మాజీ మంత్రి కేటీఆర్‌కు చిన్నచూపని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు.



## అసెంబ్లీకి బీజేపీ ఎమ్మెల్యేలు

### అడ్డుకున్న భద్రతా సిబ్బంది

హైదరాబాద్, మార్చి 17: తెలంగాణ అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలుతీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజా పాలన దరఖాస్తులతో అసెంబ్లీకి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు... ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ప్రవేశ ద్వారం వద్ద బీజేపీ ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. పేపర్ కట్టలు లోపలికి తీసుకెళ్లడానికి అనుమతి లేదని భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యేలు తీవ్రంగా వాదించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు, పోలీసు-భద్రతా సిబ్బంది మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు భద్రతా సిబ్బంది పేపర్ బండిల్స్‌ను తీసుకొని బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి అనుమతించారు. అసెంబ్లీ ఎంట్రీ వద్ద బీజేపీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు.కాగా.. రైతు సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిరసనకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈనెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదిలాబాద్ కేంద్రంగా బీజేపీ ఎమ్మెల్యే పర్యటించారు. రైతుల నుంచి పంటల బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలకు తగిన న్యాయం జరగాలంటే బీమా పథకం అమలు అవసరమని బీజేపీ ఎమ్మెల్యే పట్టుబట్టారు. వెంటనే రైతుబంధు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేస్తున్నారు.

## దీదీ వర్సెస్ సువేందు

### టీఎంసీ అభ్యర్థుల జాబితా విడుదల



2 లో

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసే 291 మంది అభ్యర్థుల జాబితాను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధ్యక్షురాలు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తనకు గట్టి పట్టున్న భవానీపూర్ నియోజకవర్గం నుంచే మరోసారి పోటీ చేయనున్నారు.పార్టీ అభ్యర్థుల జాబితాను మంగళవారం నాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీ ప్రకటించారు.టీఎంసీ ప్రకటించిన అభ్యర్థులలో 50 మంది మహిళలు, 95 మంది ఎస్సీ/ఎస్టీలు ఉన్నారు. భాగస్వామ్య

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# టీఎంసీ అభ్యర్థుల జాబితా విడుదల

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి పోటీ చేసే 291 మంది అభ్యర్థుల జాబితాను తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధ్యక్షురాలు, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తనకు గట్టి పట్టున్న భవానీపూర్ నియోజకవర్గం నుంచే మరోసారి పోటీ చేయనున్నారు. పార్టీ అభ్యర్థుల జాబితాను మంగళవారం నాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ ఎంపీ అభిషేక్ బెనర్జీ ప్రకటించారు. టీఎంసీ ప్రకటించిన అభ్యర్థులలో 50 మంది మహిళలు, 95 మంది ఎస్సీ/ఎస్టీలు ఉన్నారు. భాగస్వామ్య పక్షాలకు 3 సీట్లను టీఎంసీ కేటాయించింది. కలింపాంగ్, డార్జిలింగ్, కుర్సెయాంగ్ నియోజకవర్గాల నుంచి వీరు పోటీ చేస్తారు. కాగా, 33 మంది మంత్రులకు టీఎంసీ మళ్లీ టిక్కెట్లు ఇచ్చింది. నలుగురు సిట్టింగ్ మంత్రులు రాయ్ చౌదురి, తాజ్ముల్ హుస్సేన్, జ్యోత్స్న మండి, మనోజ్ తివారీకి ఈసారి టిక్కెట్లు దక్కలేదు. బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా ఏప్రిల్ 23, 29న పోలింగ్ జరగనుంది. మే 4న కౌంటింగ్ జరిపి ఫలితాలు వెలువడతాయి.

భవానీపూర్ నుంచి మమత-సువేందు పోటీ

భవానీపూర్ నుంచి మమతాబెనర్జీ మళ్లీ పోటీలోకి దిగుతుండటంతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వెడెక్కింది. ఇదే నియోజకవర్గం నుంచి తమ అభ్యర్థిగా విపక్ష నేత సువేందు అధికారిని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. దీంతో భవానీపూర్ నుంచి మమత-సువేందు మధ్య పోటీ నెలకొంది. నందిగ్రామ్ నియోజకవర్గం నుంచి కూడా సువేందు పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీని ఆయన ఓడించారు. ఈ సారి నందిగ్రామ్ నుంచి పబిత్ర కర్‌ను టీఎంసీ బరిలోకి దింపింది.

# కూకట్‌పల్లిలో భారీ దోపిడీ
## కళ్లలో కారం చల్లి మరీ

హైదరాబాద్, మార్చి 17: కూకట్‌పల్లిలో భారీ దోపిడీ జరిగింది. నగదు తీసుకెళ్తున్న ఇద్దరు ఏసీ మెకానిక్‌ల కళ్లలో కారం కొట్టి.. దుండగులు దాడి చేశారు. వారి వద్దనున్న రూ. కోటి నగదుతో పరారయ్యారు. ఈ ఘటన సోమవారం రాత్రి కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాలను పోలీసులు జల్లెడపట్టారు. నలుగురు వ్యక్తులు రెండు బైక్‌లపై వచ్చి.. ఈ దోపిడీకి పాల్పడినట్లు గుర్తించారు. ఈ దోపిడీ అనంతరం నిందితులు ఎటువైపు వెళ్లారనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.రూ. కోటి నగదుతో వెళ్తున్న సమయంలో ఈ దోపిడీ జరిగింది. ఈ నగదు ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారంటూ ఆ ఇద్దరినీ పోలీసులు ప్రశ్నించారు. అయితే వీరి నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో.. ఇది హవాలా సొమ్ముగా పోలీసులు చెబుతున్నారు. ఇక ఈ నగదు తీసుకెళ్తున్న విషయం తెలుసుకుని.. తెలిసిన వారే ఈ దోపిడీకి పాల్పడ్డారా?.. ఈ దోపిడీలో ఈ ఇద్దరు ఏసీ మెకానిక్‌ల ప్రమేయం కూడా ఉందా? అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పట్టుబడిన ముగ్గురు..మరోవైపు ఈ కేసు దర్యాప్తులో భాగంగా నలుగురు నిందితుల్లో ముగ్గురిని మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పోలీసులు పట్టుకున్నారు. ఈ దోపిడీ అనంతరం వీరంతా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో పారిపోతుండగా వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ దొంగిలించిన సొమ్ము హవాలా నగదుగా పోలీసులు గుర్తించారు. బహదూర్‌పురాకు చెందిన అమీర్ వద్ద ఖుస్రు, అజీముద్దీన్ మెకానిక్‌గా పని చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 7.00 గంటలకు రూ. 10 నోటు ఇచ్చి పవన్‌ను కలవాలని వారికి అమీర్ సూచించారు.పవన్ నుంచి హవాలా నగదు తీసుకుని ఇబ్రహీం అనే వ్యక్తికి ఇవ్వాలని ఆదేశించారు. దాంతో ఖుస్రో బైక్‌పై అజీముద్దీన్ కూకట్‌పల్లి చేరుకుని పవన్‌ను సంప్రదించారు. పవన్ సూచన మేరకు పిల్లర్ నెం. 825 వద్ద గోకుల్ ఎన్‌క్లేవ్‌కు వెళ్లారు. వీరే అని నిర్ధారించుకున్న తర్వాత రూ.కోటి నగదు ఉంచిన కార్టన్ బాక్స్ వారికి అందజేశారు. అనంతరం వీరు పిల్లర్ నెంబర్ 848కి రమ్మని వారికి పవన్ ఫోన్ ద్వారా సూచించారు. అక్కడికి చేరుకునే సమయంలో వీరిద్దరిపై దుండగులు దాడి చేసి నగదు దోపిడి చేశారు. దీంతో చోరీ జరిగిన సమయం నుంచి కొన్ని గంటల్లోనే ఈ కేసును పోలీసులు ఛేదించారు.

# తెలంగాణ అసెంబ్లీలో మాటల యుద్ధం



హైదరాబాద్, మార్చి 17: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. రాష్ట్ర ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'పెన్షన్ పెంచనందుకు ధన్యవాదాలు చెప్పాలా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకు ధన్యవాదాలు చెప్పాలా.. ఉద్యోగులను మోసం చేసినందుకు ధన్యవాదాలు చెప్పాలా. ఎందుకు ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలి' అని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రులు కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పాలని అన్నారు. 'రేషన్ కార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి. యంగ్ ఇండియా స్కూల్ కట్టినందుకు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ఇచ్చినందుకు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు చెప్పాలి' అని అన్నారు. కేటీఆర్ ఓపికగా ఉండాలని మంత్రి హితవుపలికారు. ఈ ప్రభుత్వం పేదల కోసమే ఉందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసిందని.. వాటికి తాము వడ్డీ కడుతున్నామని.. అందుకు ధన్యవాదాలు చెప్పాలంటూ కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీటైన జవాబిచ్చారు.

కేటీఆర్‌పై డిప్యూటీ సీఎం ఫైర్

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు.

రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్టుగా పాలన: కేటీఆర్‌సీఎం తొలి సంతకం పెట్టిన ఫైలుకే దిక్కులేదని, ఇంకా ఈ ప్రభుత్వం మాటలు ఎవరు నమ్ముతారని కేటీఆర్ విమర్శించారు. 'మహాలక్ష్మి పథకం కింద ప్రతి కుటుంబానికి రెండున్నర లక్షలు ఇస్తామన్నారు.. ఇచ్చారా' అని ప్రశ్నించారు. ఈ రెండున్నర సంవత్సరాలు ప్రజలకు పరిహాస నామ సంవత్సరంగానే మిగిలిందని ఎద్దేవా చేశారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు అన్నట్లుగా రెండేళ్ల పాలన సాగిందన్నారు. ప్రజా పాలనలో ప్రజలు కోటీ 85 లక్షల దరఖాస్తులు పెట్టుకున్నారని.. ఎక్కడికి పోయాయి ఆ దరఖాస్తులు అని ప్రశ్నిస్తూ.. గల్లంతయ్యాయా అంటూ కేటీఆర్ నిలదీశారు. టీ 20 మాదిరిగా 420 పోటీలు పెడితే ఈ ప్రభుత్వమే గెలుస్తుందంటూ మాజీ మంత్రి సెటైర్ విసిరారు. సీఎం తీరు ఎన్నికల ముందు దానకర్ణ.. ఆ తర్వాత కుంభకర్ణలా మారిందన్నారు. అట్టర్ ఫ్లాప్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటోందని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

కేటీఆర్‌ది ఊకదంపుడు ఉపన్యాసం: మంత్రి శ్రీధర్ బాబు

ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఫ్లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

ఢిల్లీకి వెళ్తే నిధుల తెస్తారనుకున్నాం: కేటీఆర్

మంత్రి వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ.. 'మీరు ఎన్నిసార్లు ఢిల్లీకి వెళ్లినా మాకు అభ్యంతరం లేదు. మీరు ఢిల్లీకి పోతే నిధులు తెస్తారని అనుకున్నాం. కానీ మీరు ఢిల్లీకి వెళ్లి నిధులు ఇచ్చేసి వస్తున్నారు. రూ.3.60 లక్షల కోట్ల ఐటీ ఎక్స్‌పోర్ట్స్ అని మంత్రి బయట చెప్పారు. కానీ గవర్నర్ ప్రసంగంలో రూ.7 వేల కోట్లు తగ్గాయని చెప్పారు' అంటూ మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# అన్నీ అబద్ధపు ప్రచారాలే

హైదరాబాద్, మార్చి 17: మహిళలంటే మాజీ మంత్రి కేటీఆర్‌కు చిన్నచూపని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్‌పై మంత్రి సీతక్క విరుచుకుపడ్డారు. కుటుంబ సభ్యులైనా, బయట మహిళలనైనా ఎదగనీయాలంటూ కేటీఆర్‌కు మంత్రి చురకలంటించారు. ఫ్రీ బస్‌పై కేటీఆర్ సెటైర్లు, తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు, ఎగతాళి మాటలు బంద్ చేయాలన్నారు. పదేళ్ళు మంత్రిగా మహిళల కోసం కేటీఆర్ ఏం చేశారని సీతక్క ప్రశ్నించారు.శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తున్నామని మంత్రి వివరించారు. మహిళలకు చెందిన అభయ హస్తం డబ్బులను కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాడుకుందని ఆరోపించారు. కేటీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలపై రూ.3000 కోట్ల భారం పెట్టిపోయిందన్నారు. కేటీఆర్ ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అంటూ మంత్రి సీతక్క పేర్కొన్నారు.అందులో బీఆర్ఎస్‌ను మించిన వారు లేరు: శ్రీధర్ బాబుమహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.





# ఐపీఎల్‌లో ఇంకా కలగానే ఆ ఆటగాళ్ల కోరిక!

స్పోర్ట్స్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఖ్రూ) అంటే క్రికెట్ ప్రియులకు పండగలాంటిది. ఈ లీగ్‌లో సెంచరీలు, హాఫ్ సెంచరీలు, వికెట్ల వేటలో ప్లేయర్లు దూసుకుపోతుంటారు. అలానే ప్రతి మ్యాచ్‌లో చక్కటి ప్రదర్శన చేసిన ఒకరికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా ఇవ్వడం జరుగుతుంది. చాలా మంది ప్లేయర్లు వివిధ మ్యాచుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలుచుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే.. ఐపీఎల్ చరిత్రలో కొందరు స్టార్ ప్లేయర్లు ఒకే జట్టుపై దశాబ్ద కాలానికి పైగా ఆడుతున్నా.. నేటికీ ఆ జట్టుపై ఒక్కసారి కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలవలేకపోవడం గమనార్హం. ఐపీఎల్ 2026 సీజన్ ఈ నెల 28న ప్రారంభం కానున్న తరుణంలో ఈ అంశం తెరపైకి వచ్చింది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం...రికార్డుల రారాజు, టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి ఒక జట్టుపై ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. రాజస్థాన్ రాయల్స్‌తో 33 మ్యాచ్‌ల్లో కోహ్లీ ఎన్నో పరుగులు చేసినప్పటికీ, ఆ జట్టుపై ఒక్కసారి కూడా ఈ అవార్డును అందుకోలేకపోయాడు. అలానే చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ముంబై ఇండియన్స్‌పై ఏకంగా 37 మ్యాచ్‌లు ఆడినప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారి కూడా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకోలేదు. అలానే టీమిండియా క్రికెటర్ దినేశ్ కార్తీక్.. ఇప్పటివరకు చెన్నైపై 33 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క అవార్డు కూడా సాధించలేకపోయాడు. అలానే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై కూడా కార్తీక్ ఈ అవార్డును గెలవలేకపోయాడు.కేకేఆర్ జట్టుపై భువనేశ్వర్ కుమార్ ఎన్నో కీలక వికెట్లు పడగొట్టాడు. కానీ, ఆ జట్టుతో తలపడిన 30 మ్యాచ్‌ల్లో ఒక్కసారి కూడా అతణ్ని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించలేదు. మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై తన కెరీర్‌లో 28 మ్యాచ్‌లు ఆడాడు. అయితే ఢిల్లీపై అతడు ఒక్కసారీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోలేదు. మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ ఎందరో బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టినప్పటికీ, సన్ రైజర్స్ హైదరాబాద్‌పై ఆడిన 27 మ్యాచ్‌ల్లో ఈ అవార్డును అందుకోలేపోవడం విశేషం. అలానే ఇంకా చాలా మంది ప్లేయర్లు కొన్ని జట్లపై ఎన్నో మ్యాచులు ఆడినప్పటికీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌ను గెలవలేకపోయారు. ఈ క్రమంలో ఐపీఎల్ నుంచి కొందరు ప్లేయర్లు రిటైర్ కాగా.. మరికొందరు కొనసాగుతున్నారు. ఐపీఎల్ 2026లోనైనా ఈ ఆటగాళ్లు ఈ రికార్డులను చెరిపివేస్తారో లేదో చూడాలి.






తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక










## 'సీతా పయనం' ఓటీటీ

# స్ట్రీమింగ్ ఎప్పుడంటే

నటుడు అర్జున్ దర్శకత్వం వహించి, నటించిన చిత్రం 'సీతా పయనం' ఆయన కుమార్తె ఐశ్వర్య హీరోయిన్‌గా టాలీవుడ్‌కు పరిచమయ్యారు. కన్నడ నటుడు ఉపేంద్ర సోదరుడి కుమారుడు నిరంజన్ కథానాయకుడు. గత నెలలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఉగాదిని సందర్భంగా ఈనెల19 నుంచి 'సన్‌నెక్స్ట్' లో స్ట్రీమింగ్ కానుంది. సీత తల్లి లేని పిల్ల. మల్టీమిలియనీర్ రాజేంద ప్రసాద్ ఆ లోటు తెలియకుండా కూతురుని పెంచుతాడు. షెఫ్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న సీత ఒకసారి వైజాగ్ నుండి హైదరాబాద్‌కు కారులో జర్నీ చేస్తుంది. కారు బ్రేక్ డౌన్ అయిన అభి (నిరంజన్) అనే కుర్రాడు హైదరాబాద్ వరకూ లిఫ్ట్ ఇవ్వమని కోరడంతో మొదట కాస్తంత హెజిటేట్ చేసినా చివరకు అంగీకరిస్తుంది. ఆ దారిలో ఒకరి గురించి ఒకరికి మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. సీతాపురం వెళ్ళే దారిలో అభిని దించి, సీత హైదరాబాద్ చేరుతుంది. సీత హాజరు కావాల్సిన వర్క్ షాప్ జరిగే హోటల్... ఆమె లోపలకు అడుగు పెట్టడానికి కొన్ని సెకన్ల ముందు భారీ అగ్ని ప్రమాదానికి గురవుతుంది. అందులోని వారంతా చనిపోతారు. కాస్తంత ఆలస్యంగా అక్కడకు రావడం వల్లే తను ప్రాణాలతో ఉన్నానని సీత భావిస్తుంది. వైజాగ్ నుండి హైదరాబాద్ వరకూ చేసిన ప్రయాణంలో తనకు తారసపడిన వారందరికీ థ్యాంక్స్ చెప్పాలని అనుకుంటుంది. ఆ తిరుగు ప్రయాణం సీత జీవితంలో ఎలాంటి మార్పును తీసుకొచ్చింది? తల్లిలేని సీత... అభికి తన మనసులోని ప్రేమను తెలియచేసిందా? అసలు అభి ఆమె జీవితంలోకి ఎప్పుడు, ఎలా అడుగుపెట్టాడు? అందులో ఆమె తండ్రి పాత్ర ఏమిటీ? అనేది మిగతా కథ.

